

## నాగరాజు దంపతులకు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు

16వ వివాహ వార్షికోత్సవం జరుపుకుంటున్న గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు–సువర్ణ దంపతులకు వరంగల్ వాయిస్ ఎడిటర్ గడ్డం కేశవమూర్తి, నెట్ వర్క్ ఇంచార్జి సామల సూర్యప్రకాశ్, డెస్క్ ఇంచార్జులు వెన్ను రాము, గోలి రవి, సీనియర్ జర్నలిస్ట్ వేముల సదానందం శుభాకాంక్షలు తెలిపారు. నాగరాజు–సువర్ణ దంపతుల వివాహ బంధం కలకాలం సంతోషంగా, సౌభాగ్యవంతంగా ఉండాలని ఆకాంక్షించారు.

– వరంగల్ వాయిస్ డెస్క్


# వరంగల్ వాయిస్

www.warangalvoice.net

Evening Daily

వరంగల్ | సంపుటి : 03 | సంచిక : 267 బుధవారం | 01 మే 2024 | పేజీలు : 08 | వెల రూ. 5




# రూ.40 లక్షలు నీటిపాలు

- వృథాగా ట్రాష్ కలెక్టింగ్ మిషన్
- చెరువులను కమ్మేస్తున్న గుర్రపు డెక్క
- దుర్వాసన వెదజల్లుతున్న పరిసరాలు
- ముక్కు మూసుకుంటున్న పర్యాటకులు
- వ్యాధుల బారిన పడుతున్న జనం

ఎండాకాలంలో ఉదయం నుంచి సాయంత్రం వరకు ఉన్న ఉక్కపోత నుంచి సేదతీరేందుకు జనాలు ఎక్కువగా చెరువుల పరిసర ప్రాంతాలకు, వాటిని ఆనుకొని ఉన్న పార్కులకు వెళ్తుంటారు. ప్రశాంతత కోసం అక్కడికి వెళితే చెరువుల నుంచి వస్తున్న దుర్వాసన వారిని ముప్పుతిప్పలు పెడుతోంది. చెరువులను పూర్తిగా ఆక్రమించిన గుర్రపు డెక్క ఈ సమస్యకు ప్రధాన కారణంగా మారుతోంది. ఎండ వేడిమికి చెరువుల్లో కెమికల్ రియాక్షన్ జరిగి ముక్కు పుటాలదురుతున్నాయన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. అయితే చెరువులను కమ్మేస్తున్న గుర్రపు డెక్కను తొలగించేందుకు మూడు సంవత్సరాల క్రితం కొనుగోలు చేసిన ట్రాష్ కలెక్టింగ్ మిషన్ వృథాగా మారింది. మహా నగర పాలక సంస్థ నిధులనుంచి రూ.40లక్షలు వెచ్చించి కొనుగోలు చేసిన ఈ మిషన్‌తో ఒక్క చెరువులోని డెక్కను కూడా తొలగించకపోవడం గ్రేటర్ అధికారుల నిర్లక్ష్యానికి అద్దం పడుతోంది. అది పనిచేయకపోతే మరమ్మతులు చేయించాల్సిన అధికారులు దానిని పూర్తిగా మూలకు పడేయడంపై జనం మండిపడుతున్నారు. ఇప్పటికైనా బల్దియా అధికారులు స్పందించి చెరువుల్లో నిండుకుంటున్న గుర్రపు డెక్కను తొలగించి నగర ప్రజలను రక్షించాలని కోరుతున్నారు. – వరంగల్ వాయిస్, వరంగల్

వివరాలు 2లో..



8 లో..

## ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యం

మతతత్వ పార్టీల మాటలు నమ్మొద్దు

రాష్ట్రం సుభిక్షంగా ఉండాలంటే హస్తం పార్టీని గెలిపించాలి

వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్య



8లో

## కడియం, తెల్లంలకు హైకోర్టు నోటీసులు

తదుపరి విచారణ జూన్ 5కు వాయిదా



8లో

## అక్రమ కేసులకు భయపడం

మరుపల్ల రవి అరెస్టును ఖండిస్తున్నాం

మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్






# రూ.40లక్షలు నీటిపాలు

- వృథాగా ట్రాష్ కలెక్టింగ్ మిషన్
- చెరువులను కమ్మేస్తున్న గుర్రపు డెక్క
- దుర్వాసన వెదజల్లుతున్న పరిసరాలు
- ముక్కు మూసుకుంటున్న పర్యాటకులు
- వ్యాధులబారిన పడుతున్న జనం



**వరంగల్ వాయిస్, వరంగల్ :** ఎండాకాలంలో ఉదయం నుంచి సాయంత్రం వరకు ఉన్న ఉక్కపోత నుంచి కొంత ఉపశమనం పొందుదామని ఏ గుడికో.. పార్కుకో పోదామంటే అక్కడి చెరువులనుంచి వచ్చే దుర్వాసన భక్తులు, పర్యాటకుల పాలిట శాపంగా మారుతోంది. ఖంపు కొడుతున్న వాసనతో అక్కడ క్షణం కూడా నిలబడలేని పరిస్థితి నెలకొంది. దీంతో అటుగా వెళ్లాలంటేనే భయపడాల్సిన పరిస్థితి నెలకొంది. ఈ విషయంలో తగు చర్యలు తీసుకోవాల్సిన వరంగల్ మహా నగరపాలక సంస్థ చేతులెత్తేసింది. చెరువులనుంచి వస్తున్న దుర్వాసనతో జనం ముక్కుపటాలదురుతున్నా తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తోంది. దీంతో బల్దియా పాలకవర్గం, అధికారులపై జనం దుమ్మెత్తి పోస్తున్నారు.

### రూ.40లక్షలు వృథా..

నగరంతోపాటు నగరం చుట్టు పక్కల ఉన్న చెరువుల్లో రోజు రోజుకూ పేరుకు పోతున్న గుర్రపు డెక్కను తొలగించేందుకు బల్దియా అధికారులు సుమారు రూ.40లక్షలు వెచ్చించి ట్రాష్ కలెక్టింగ్ మిషన్ ను కొనుగోలు చేశారు. రెండు, మూడు నెలల్లో నగర పాలక సంస్థ పరిధిలోని చెరువుల్లో పేరుకుపోయిన గుర్రపు డెక్కను తొలగిస్తామంటూ గొప్పగా చెప్పుకొచ్చారు. కాని అది మూడు రోజుల ముచ్చటగానే మిగిలిపోయింది. మూడు సంవత్సరాల క్రితం దీనిని కొనుగోలు చేసిన అధికారులు తొలుత వడ్డేపల్లీ చెరువులోని డెక్కను తొలగించేందుకు ప్రణాళిక రూపొందించారు. అయితే ఆశించిన మేర ఫలితం దక్కక పోవడంతో దానిని గుట్టు చప్పుడు కాకుండా భద్రకాళి చెరువులోకి తరలించారు. అప్పటినుంచి ట్రాష్ కలెక్టింగ్ మిషన్ అక్కడ దిష్టి బొమ్మలా దర్శనమిస్తోంది.

### దుర్వాసనతో ఊపిరితిత్తుల సమస్యలు..

చెరువులను కమ్ముకుంటున్న గుర్రపు డెక్కతోపాటు వాటిలో కలిసే వ్యర్థాలు, నాన్ బయోడీగ్రేడబుల్ వేస్టేజ్, కెమికల్ లాంటి వాటితో దుర్వాసన వెదజల్లుతోంది. రోజు రోజుకూ పెరుగుతున్న ఎండ వేడిమితో కెమికల్ రియాక్షన్ జరిగి దుర్వాసన మరింత ఎక్కువవుతోంది. దీంతో భక్తులు, పర్యాటకులతోపాటు చుట్టు పక్కల ప్రాంతాల వారు సైతం ఆ వాసనను భరించలేక ఇబ్బందులు పడుతున్నారు. కొన్ని సందర్భాల్లో శ్వాస పీల్చడం కూడా కష్టంగా మారుతుందని వాపోతున్నారు. దీన్ని పిల్చుకుంటే ఆస్తమా, ఊపిరితిత్తుల్లో సమస్యలు వస్తున్నాయని తెలిసినా బల్దియా అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని చుట్టు పక్కల ప్రాంతాల వారు ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా వయసు మీద పడిన వారికి ఈ దుర్వాసన మరింత చేటు చేస్తుందని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## క్రెడిట్ కార్డ్ అప్పులు.. సిబ్బంది వేధింపులతో విద్యార్థి ఆత్మహత్య

**వరంగల్ వాయిస్, కరీమాబాద్ :** క్రెడిట్ కార్డ్ అప్పులు, వివిధ యాప్స్ ద్వారా తీసుకున్న లోన్ సిబ్బంది వేధింపులకు ఎంబీఏ విద్యార్థి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్ పరిధిలోని కరీమాబాద్ లో జరిగింది. వరంగల్ జన్మభూమి జంక్షన్ స్మశాన వాటిక సమీప ప్రాంతానికి చెందిన కమ్మంపాటి యాకయ్యకు ముగ్గురు కుమారులు. అందులో రెండో కుమారుడైన విష్ణువర్ధన్ (23) నగరంలోని ఓ ప్రైవేట్ కళాశాలలో ఎంబీఏ ద్వితీయ సంవత్సరం చదువుతున్నారు. క్రెడిట్ కార్డు, వివిధ లోన్ యాప్స్ ను చూసి ఆకర్షితుడైన విష్ణువర్ధన్ అందిన కాడికి రుణాలు తీసుకున్నట్లు సమాచారం. అయితే గత కొద్ది రోజులుగా తీసుకున్న లోన్ చెల్లించాలంటూ క్రెడిట్ కార్డ్ డిపార్ట్ మెంట్ కు చెందిన వారు వేధింపులకు గురి చేస్తున్నట్లు తెలిసింది. దీంతో అమ్మ, నాన్నలకు తెలియకుండా చేసిన అప్పులు చెల్లించలేక, వారి వేధింపులు తట్టుకోలేక మంగళవారం ఇంట్లో కుటుంబ సభ్యులు రాత్రి నిద్రపోతున్న సమయంలో సుమారు రెండు, మూడు గంటల ప్రాంతంలో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఉదయం లేచిన కుటుంబ సభ్యులకు కొడుకు విగత జీవిగా కనిపించడంతో బోరున విలపించారు. సంఘటన ప్రాంతానికి చేరుకున్న మిల్స్ కాలనీ పోలీసులు కేసు నమోదు చేసుకొని పోస్టుమార్టం నిమిత్తం మృత దేహాన్ని ఎంజీఎం మార్చురీకి తరలించారు.



## బీజేపీలో చేరిన కార్పొరేటర్ కల్పన



**వరంగల్ వాయిస్, వరంగల్ :** వరంగల్ మహా పాలక సంస్థ పరిధిలోని 28వ డివిజన్ బీఆర్ఎస్ కార్పొరేటర్ గందె కల్పన నవీన్ దంపతులు వారి అనుచరులతో కలిసి బుధవారం మధ్యాహ్నం బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో ఆ పార్టీలో చేరారు. బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్ ఆధ్వర్యంలో ఉదయమే హైదరాబాద్ బయలుదేరిన కార్పొరేటర్ దంపతులు కేంద్ర మంత్రి సమక్షంలో తిరిగి సొంత పార్టీలోకి వచ్చారు. మొదటినుంచి బీజేపీకి చెందిన గందె నవీన్ గ్రేటర్ వరంగల్ ఎన్నికలకు ముందు బీఆర్ ఎస్ లో చేరగా వారికి 28వ డివిజన్ నుంచి కార్పొరేటర్ గా పోటీ చేసే అవకాశం లభించింది. అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ ఎస్ ఓటమి పాలు కావడంతో తిరిగి సొంత పార్టీలోనే చేరారు.

## అదనపు బ్యాలెట్ యూనిట్ల పరిశీలన

**పాల్గొన్న జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.ప్రావీణ్య**





**వరంగల్ వాయిస్, వరంగల్ :** ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డ్ లోని ఈవీఎం గోడౌన్ నుంచి అదనంగా స్వీకరించిన వెయ్యి బ్యాలెట్ యూనిట్లను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.ప్రావీణ్య వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈసిఐఎల్ ఇంజనీర్లచే మొదటి దశ చెకింగ్ పూర్తయింది. వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ స్థానంలో 42 మంది అభ్యర్థులు బరిలో ఉన్నందున మూడు బ్యాలెట్ యూనిట్లను ఉపయోగించాల్సిన పరిస్థితి ఏర్పడడంతో ఎలక్షన్ కమిషన్ ఈసీఐఎల్ నుంచి అదనంగా పంపిన 1000 బ్యాలెట్ యూనిట్లు జిల్లా కేంద్రంలోని ఏనుమాముల మార్కెట్ యార్డులో గల వెర్ హౌస్ కేంద్రానికి మంగళవారం రాత్రి చేరుకున్నాయి. ఎఫ్ఎల్ సీ పూర్తయిన తర్వాత రెండో రాండమైజెషన్ నిర్వహించి జిల్లాలోని వరంగల్ తూర్పు, వర్ధన్నపేట నర్సంపేట నియోజకవర్గం ప్రాంతాలకు బ్యాలెట్ యూనిట్లు కేటాయిస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదనపు కలెక్టర్ జి.సంధ్యారాణి, కలెక్టరేట్ ఎన్నికల పర్యవేక్షకులు విశ్వ నారాయణ, తహసీల్దార్ ఇక్బాల్, ఉప తహసీల్దార్ రంజిత్, కాంగ్రెస్, బీఎస్పీ, వైఎస్సార్సీపీ, టీడీపీ, ఎంఐఎం, స్వతంత్ర, రాజకీయ పార్టీల ప్రతినిధులు రాజేష్, అనిల్ కుమార్, రజినీకాంత్, శ్యామ్, ఫైజుద్దీన్, వినోద్ కుమార్, ఈసీఐఎల్ ఇంజనీర్స్, ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వీడియో కాన్ఫరెన్స్..

హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్, అదనపు ఎన్నికల అధికారులు లోకేష్ కుమార్, సర్ఫరాజ్ అహ్మద్ లు బుధవారం రాష్ట్ర వ్యాప్తంగా డీఈఓలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా బ్యాలెట్ పేపర్లు, పోస్టల్ బ్యాలెట్, హోం ఓటింగ్, ఓటరు జాభితా, క్రిటికల్ పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ నిర్వహణ తదితర అంశాలపై సమీక్షించారు. జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుంచి జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి పి.ప్రావీణ్య, డీఆర్ ఓ శ్రీనివాస్, కలెక్టరేట్ పర్యవేక్షకులు విశ్వ నారాయణ, రమేష్, చంద్ర శేఖర్, మంజుల తదితరులు పాల్గొన్నారు.

## టెన్త్ ఫలితాలలో శివాని స్కూల్ విజయ దుందుభి




**వరంగల్ వాయిస్, హనుమకొండ :** ఎస్ఎస్ సీ-మార్చ్ 2024 ఫలితాలలో శివాని గ్రూప్ అఫ్ ఏడ్యుకేషనల్ ఇన్ స్టిట్యూషన్స్ ఆధ్వర్యంలో నడుస్తున్న శివాని హైస్కూల్స్ విద్యార్థులు మరోసారి విజయ దుందుభి మోగించారు. ఎస్ఎస్ సీ ఫలితాలలో 9.8 ఆవుల అక్షయ, ఆడకుల నిచ్చిత, పొన్నోజు సంజన, 9.7 ఉప్పుల సాయినాథ్, తాళ్లపల్లి శ్రీ సాయి హిమవారి, మట్ల మేఘన, గట్టెపల్లి రష్మిక ఫలితాలను సాధించారు. ఈ సందర్భంగా ఫలితాలను సాధించిన విద్యార్థిని విద్యార్థులకు కరస్పాండెంట్ టి.స్వామి, డైరెక్టర్లు జి.సురేందర్ రెడ్డి, వి.చంద్రమోహన్, టి.రాజు, ఎన్.రమేష్, ఏ.మురళీధర్, వి.సురేష్, ఎస్.సంతోష్ రెడ్డి, ప్రిన్సిపాల్స్ అభినందనలు తెలిపారు. ఈ విజయానికి సహకరించిన అధ్యాపకులకు, విద్యార్థుల తల్లిదండ్రులకు స్కూల్ యాజమాన్యం కృతజ్ఞతలు తెలిపారు.

## సొంత గూటికి భూక్య తిరుపతి నాయక్



**వరంగల్ వాయిస్, డోర్నకల్ :** మహబూబాబాద్ లోక్ సభ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ ఆధ్వర్యంలో బుధవారం భూక్య తిరుపతి నాయక్ కాంగ్రెస్ కండువా కప్పుకొని పార్టీలో చేరారు. ఈ ఎన్నికల్లో మతతత్వ బీజేపీని, బీఆర్ఎస్ పార్టీని ప్రజాస్వామ్యక, లౌకిక, వామపక్ష, ప్రజాతంత్ర, ప్రజాశక్తులంతా కలిసి ఓడించాలని భూక్య తిరుపతి నాయక్ కోరారు. బీజేపీ ఆధ్వర్యంలోని ఎన్డీఏ కూటమిని ఓడించి, సమర్థవంతమైన పాలన అందించే ఇండియా కూటమికి అందరూ మద్దతుగా నిలిచి భారీ మెజార్టీతో కాంగ్రెస్ లోక్ సభ అభ్యర్థులను గెలిపించాలన్నారు. అదేవిధంగా మహబూబాబాద్ లోక్ సభ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు.

## కాంగ్రెస్‌తోనే దేశాభివృద్ధి సాధ్యం



**వరంగల్ వాయిస్, గోవిందరావుపేట్ :** కాంగ్రెస్ లోక్ సభ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ ను అధిక మెజార్టీతో గెలిపించాలని గోవిందరావుపేట మండల ఎన్నికల ఇంచార్జిలు బైరెడ్డి భగవాన్ రెడ్డి, రేగ కల్యాణి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. బుధవారం గోవిందరావుపేట మండలం చల్వాయి గ్రామంలో నిర్వహించిన ముఖ్య నాయకుల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే త్యాగాల పార్టీ అని అన్నారు. భారతదేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని పేర్కొన్నారు. అటువంటి కాంగ్రెస్ పార్టీని కొందరు నాయకులు విమర్శించడం సిగ్గు చేటని మండిపడ్డారు. కాంగ్రెస్ నాయకులు అంతా ఏకమై బలరాంనాయక్ గెలుపు కోసం కృషి చేయాలని, అతడిని భారీ మెజారిటీతో గెలిపించడమే లక్ష్యంగా ప్రతి ఒక్క నాయకుడు పని చేయాలని కోరారు. అనంతరం గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించి ఓట్లు అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పాలడుగు వెంకటకృష్ణ, క్లస్టర్ ఇంచార్జి తేళ్ల హరిప్రసాద్, నాయకులు, బూత్ ఇంచార్జిలు సోమసాని నారాయణస్వామి, జంపాల ప్రభాకర్, దేవరపల్లి మల్లారెడ్డి, పోశాల రాజు గౌడ్, వేల్పుగొండ పూర్ణ, చాపల నరేందర్, ఎదుల రాధిక, చిక్కుల వెంకటేష్, కంకణాల నర్సయ్య, కాసర్ల రమేష్, కక్కు సుమన్, బిజ్జ సురేష్, సుధాకర్, రాంబాబు, లుకాస్, ప్రభాకర్, సురక్షిత్, రమేష్, శ్రీను, ఉమాదేవి, లత, రాధిక, వెంకన్న, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# పకడ్బందీగా పోలింగ్ విధులు నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా



**వరంగల్ వాయిస్, భూపాలపల్లి :** పీఓలు, ఓపీఓలు పకడ్బందీగా పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ విధులు నిర్వహించేలా సన్నద్ధం కావాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా ఆదేశించారు. బుధవారం జిల్లా కేంద్రంలోని మాంటిసోరి ఉన్నత పాఠశాల, ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో పోలింగ్ అధికారులకు ఏర్పాటు చేసిన శిక్షణా కార్యక్రమాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. భూపాలపల్లి నియోజకవర్గ పరిధిలోని పీఓలు, ఏపీఓలకు మే 1, 2 తేదీలలోను, ఓపీవోలకు 3న మూడు రోజుల పాటు పోలింగ్ నిర్వహణకు సంబంధించి మాస్టర్ ట్రైనర్లచే శిక్షణ అందించడం జరుగుతుందన్నారు. గతంలో ఎన్నికల విధులు నిర్వహించినప్పటికీ ఎన్నికల సంఘం ఎప్పటి కపుడు తెస్తున్న మార్గదర్శకాలపై సమగ్రమైన అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రతి ఎన్నికకు ఎన్నికల కమిషన్ నూతన మార్గదర్శకాలను జారీ చేస్తున్నదని, నిబంధనలను పాటిస్తూ పకడ్బందీగా ఎన్నికల విధులు నిర్వహించాల్సి ఉంటుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. మే 13న జరిగే పోలింగ్ ప్రక్రియలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా పకడ్బందీగా పోలింగ్ నిర్వహించుటకు సిబ్బంది పోలింగ్ ప్రారంభం నుంచి ముగిసే వరకు అత్యంత అప్రమత్తంగా ఉండాలన్నారు. పోలింగ్ సిబ్బందికి అందించిన హ్యాండ్ బుక్ ను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా రెండు, మూడు సార్లు చదివి సన్నద్ధం కావాలని కలెక్టర్ సూచించారు. పోలింగ్ సమయంలో ఏదైనా సమస్య ఉత్పన్నమైతే అనుసరించాల్సిన విధి, విధానాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమాల్లో సిబ్బంది మేనేజ్ మెంట్ అధికారులు శామ్యూల్, అవినాష్, ఆర్డీఓ, సహాయ ఎన్నికల రిటర్నింగ్ అధికారి మంగిలాల్ తదితరులు పాల్గొన్నారు.

## మరోసారి ప్రధానిగా మోడీని గెలిపించాలి

### బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి జయంత్ లాల్



**వరంగల్ వాయిస్, పరకాల :** దేశ ప్రధానిగా ముచ్చటగా మూడోసారి మోడీని గెలిపించాలని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి, పరకాల మున్సిపల్ 21వ వార్డు కౌన్సిలర్ అర్ పి జయంత్ లాల్ కోరారు. బుధవారం పరకాల పట్టణంలోని 21వ వార్డులో బీజేపి నాయకులలో కలసి ఆయన ఇంటింటి ప్రచారం చేశారు. కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులకు సంబందించిన కర పత్రాలను ప్రజలకు అందించి బీజేపీకి ఓటు వేసి ఎంపీగా అరూరి రమేష్ ను గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా జయంత్ లాల్ మాట్లాడుతూ ఆరు గ్యారెంటీలు అమలు చేయని కాంగ్రెస్ పార్టీని ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని, బీఆర్ఎస్ పనైపోయిందన్నారు. ప్రధాని మోదీ పాలనలో అయోధ్య నిర్మాణం జరిగిందని గుర్తు చేశారు. మహిళలకు అన్ని రకాల సౌకర్యాలు అందుబాటులో ఉంచారన్నారు. మోదీ సర్కార్ 140 కోట్ల మంది ప్రజలకు ఉచితంగా కరోనా వ్యాక్సిన్ ఇచ్చిందని, ప్రపంచ దేశాలు మోదీ వైపు చూస్తున్నాయని వివరించారు. దేశంలో అభివృద్ధి, సంక్షేమంతో పాటు దీర్ఘకాలికంగా ఉన్న సమస్యలను మోదీ పరిష్కరిస్తూ.. జాతి గౌరవాన్ని పెంచుతున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మహిళ మోర్చా పట్టణ అధ్యక్షురాలు వెనిశెట్టి శారద, పోలింగ్ బూత్ అధ్యక్షులు మరాఠీ నర్సింగ రావు , శికరి జితేందర్, సూదమల్ల సాయి కుమార్, వాసు, పాండు తదితరులు పాల్గొన్నారు.

## ప్రచారంలో దూసుకెళ్తున్న పంజా కల్పన



**వరంగల్ వాయిస్, తొర్రూరు :** నిరుద్యోగ యువతీ యువకుల సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తానని, వరంగల్ లోక్ సభ ఎన్నికల్లో ఆదరించి ఆశీర్వదించాలని బీఎస్పీ పార్టీ వరంగల్ లోక్ సభ అభ్యర్థి పంజా కల్పన అన్నారు. తొర్రూరు డివిజన్ కేంద్రంలో బుధవారం పంజా కల్పన గెలుపు కోరుతూ 500మందితో పాల కేంద్రం నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పంజా కల్పన ఒక వ్యక్తి కాదు మీ అందరి బలంతో కూడిన శక్తిగా పనిచేస్తానన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వందరోజుల పాలనలోనే మనకు సున్నం పెట్టింది. దగాకోరు దయాకర్ రావు తనకు అన్యాయం చేశారని అయినా నిరుత్సాహ పడకుండా తన రాజకీయ జీవితం కొనసాగిస్తున్నానని, మీ ప్రాంత బిడ్డను అక్కున చేర్చుకొని ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సుమారు 300 మంది మహిళలు, బీఎస్పీ పార్టీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

# ఓటు హక్కు వినియోగ చైతన్య రథం ప్రారంభం



**వరంగల్ వాయిస్, నయీంనగర్ :** పబ్లిక్ గార్డెన్ లో బుధవారం హనుమకొండ జిల్లా స్వీప్ నోడల్ అధికారి శ్రీనివాసరావు "ఓటు హక్కు వినియోగ చైతన్య రథం" ను ప్రారంభించారు. అనంతరం ఓటర్ అవేర్ నెస్ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఎన్నికలలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో ఓటింగ్ శాతం తక్కువగా నమోదైనందున ప్రభుత్వం ఓటింగ్ శాతాన్ని పెంచడానికి అనేక అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తు, స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యంతో ప్రజా బహుళ్యంలోకి తీసుకపోవడానికి కృషి చేస్తున్నామన్నారు. మహాత్మా గాంధీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఓటర్ అవగాహన చైతన్య కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమన్నారు. గాంధీ చారిటబుల్ ట్రస్ట్ వరంగల్, హనుమకొండ జిల్లాల కోఆర్డినేటర్ రాష్ట్రపతి అవార్డు గ్రహీత పరికిపండ్ల వేణు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో గత ఎన్నికలలో ఓటింగ్ శాతం తక్కువగా నమోదైన పట్టణాలలో ఓటర్ అవగాహన చైతన్య కార్యక్రమాలను మహాత్మా గాంధీ టెంపుల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. దానిలో భాగంగా హనుమకొండ, వరంగల్, కాజీపేట పట్టణాలలో మే ఒకటో తేదీ నుంచి పదో తేదీ వరకు ఓటర్ అవగాహన చైతన్యకార్యక్రమాలు నిర్వహించి ఓటింగ్ శాతం పెరుగుదలకు కృషి చేస్తున్నామన్నారు. ఓటరు చైతన్య పోరాట యోధుడు, సామాజికవేత్త నిమ్మల శ్రీనివాస్ మాట్లాడుతూ ఎన్ని పనులు ఉన్నా, మే 13న జరిగే లోకసభ ఎన్నికలలో ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును విధిగా వినియోగించుకోవాలని పిలుపునిచ్చాడు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యదర్శి తేరాల యుగేందర్, జన విజ్ఞాన వేదిక ప్రతినిధులు మురళీమోహన్, అగ్రణ్య, సుధీర్, వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధులు నన్నేసాహబ్, సురేందర్, కొండ యాదగిరి, గడ్డం ప్రసాద్, కాంతారావు, గోపి, నజీర్, వేణుగోపాల్, సమ్మయ్య, రమ, శైలజ పాల్గొన్నారు.

# మేడే స్ఫూర్తితో శ్రమ దోపిడీపై ఉద్యమించాలి

**కార్మిక వర్గం బీజేపీకి గుణపాఠం చెప్పాలి**

**సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు తక్కళ్లపల్లి**



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** మేడే స్ఫూర్తితో శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా కార్మిక వర్గం ఉద్యమించాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు తక్కళ్లపల్లి శ్రీనివాసరావు అన్నారు. ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే సందర్భంగా బుధవారం హనుమకొండ బాల సముద్రంలోని సీపీఐ జిల్లా కార్యాలయం ఎదుట అరుణ పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా తక్కళ్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరించి, ఆదానీ, అంబానీ లాంటి కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టారన్నారు. దేశ సంపదను తన కార్పొరేట్ మిత్రులకు మోడీ కట్టబెడుతున్నారని, ప్రభుత్వ రంగ సంస్థల ఉద్యోగులను రోడ్డున పడవేస్తున్నారని అన్నారు. కార్మికులు ఉద్యమించకుండా కార్మిక చట్టాలను సవరించి వారి హక్కులను కాలరాశారని అన్నారు. పోరాడి సాధించుకున్న 8 గంటల పని విధానాన్ని కాపాడుకునేందుకు, కార్పొరేట్ శక్తుల శ్రమ దోపిడీని అరికట్టేందుకు కార్మిక వర్గం మేడే స్ఫూర్తితో ఉద్యమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి కర్రె భిక్షపతి, మాజీ జిల్లా కార్యదర్శి సిరబోయిన కరుణాకర్, జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్, ఏఐటీయూసి జిల్లా అధ్యక్షుడు వేల్పుల సారంగపాణి, జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కు రాజు గౌడ్, సీపీఐ జిల్లా నాయకులు మునిగాల భిక్షపతి, మాలోతు శంకర్, బాషబోయిన సంతోష్, కొట్టేపాక రవి, ఏశబోయిన శ్రీనివాస్, రాసమల్ల దీనా, రాజమణి, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## మేడే శుభాకాంక్షలు తెలిపిన నాయిని



**వరంగల్ వాయిస్, కాజీపేట :** నవ సమాజ నిర్మాణం కోసం పునాది రాళ్లు వేస్తూ.. తమ రెక్కల కష్టాన్ని చాటుకోకుండా తమలోనే దాచుకుంటున్న కార్మికులకు వరంగల్ పశ్చిమ శాసన సభ్యుడు నాయిని రాజేందర్ రెడ్డి మే డే శు భాకాంక్షలు తెలిపారు. బుధవారం మే డే సందర్భంగా ట్రై సిటీ ఆటో డ్రైవర్స్ యూనియన్, కాజీపేట ప్రైవేట్ ఎలక్ట్రికల్ యూనియన్ గౌరవ అధ్యక్షుడు సిరిల్ లారెన్స్ అధ్యర్యంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొని కార్మిక జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం ఈ కార్యక్రమంలో సిరిల్ లారెన్స్ గిఫ్ట్ గా టిఫిన్ బాక్స్ పంపిణీ చేశారు . ఐన్టీయూసీ గ్రేటర్ వరంగల్ అనుకాంత్ ఆధ్వర్యంలో కాజిపేట 47వ డివిజన్ లో ఈఎల్ఎస్ రైల్వే క్వార్టర్స్ వద్ద ఏర్పాటు చేసిన మే డే కార్యక్రమంలో నాయిని రాజేందర్ రెడ్డి పాల్గొని కార్మిక జెండావిష్కరణ చేశారు. ఫాతిమా నగర్ కాజీపేట 61వ డివిజన్ లో మే డే సందర్భంగా జెండాన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు జక్కుల రవీందర్ యాదవ్ సయ్యద్ విజయశ్రీ రజాలి, ఐన్టీయూసీ జిల్లా అద్యక్షుడు కూర వెంకట్, మాజీ కార్పొరేటర్లు సుంచు అశోక్, గుంటి కుమార్, గోల్కొండ రాంబాబు, రావుల సదానందం, డివిజన్ అధ్యక్షులు షేక్ అజ్గర్, పి. ఆంజనేయులు, పి.సంతోష్, గజపాక రమేష్, టి.మానస, ఇప్ప శ్రీకాంత్, ట్రై సిటీ యూనియన్ అధ్యక్షులు ముచ్చు భిక్షపతి, ఎలక్ట్రీషియన్ యూనియన్ అధ్యక్షులు పోగుల జాక్సన్, సిలువేరు విజయభాస్కర్, భాస్కర్, కుమార్, జెరిపోతుల వెంకటేశ్వర్లు, భూషపాక శ్రీనివాస్, మాతంగి స్వామి కందుకూరి కృష్ణంరాజు, శేషాద్రి, రాజు, శ్రీనివాస్, రిజవాన్, నందిపాక శంకర్, ఎర్ర రాజేష్, కందుకూరి శివరాం, గాడిపే శ్రీనివాస్, షాకీర్ పప్పుల గోవర్ధన్, బండారి రాజేందర్, షేక్ అస్గర్, గార్గె శివ, కొంరవెల్లి రమేష్, బొబ్బిలి నాగరాజు, దువ్వ వీరేష్, దువ్వ రాజులూ, నీలం భానుచందర్, తిరుపతి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## జనగామలో..



**వరంగల్ వాయిస్, జనగామ :** గవర్నమెంటు జనరల్ ఆస్పత్రిలో మే డే ఉత్సవాలు అంగరంగ వైభవంగా సీఐటీయూ సెక్రెటరీ బైరపాక శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగాయి. ఎంసీహెచ్ ఆసుపత్రి, గవర్నమెంటు జనరల్ ఆస్పత్రిలో ఎర్ర జెండాను బైరపాక శ్రీనివాస్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నర్సింగ్ సూపర్ డెంట్ సంగీత, హెడ్ నర్సులు, శానిటేషన్ సూపర్వైజర్ నరేందర్, ఎంఎన్ఓ ఐలేష్, ఎఫ్ఎన్ఓ రమా దేవి, ఎలక్ట్రిషన్ శ్రీనివాస్, ల్యాబ్ టెక్నీషియన్ కాసాబు రాజేష్, ఓటీ అసిస్టెంట్ ఎండీ సలీం, ఆరోగ్య మిత్ర రాంప్రసాద్, వాటర్ మెన్ భాస్కర్, అంబులెన్స్ డ్రైవర్ సిద్ధులు,పేషంట్ కేర్లు రాణి, పద్మ, రజిని, శానిటేషన్ స్వీపర్లు మహేందర్, లక్ష్మి, విజయ, జావేద, శోభ, నరేష్, సెక్యూరిటీ గార్డ్స్, ఉమేష్, కృష్ణ తదితరులు పాల్గొనారు.

## కార్మికులకు ఉచిత వైద్య పరీక్షలు



**వరంగల్ వాయిస్, పరకాల :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ కార్మిక శాఖ వారి నేతృత్వంలో సీఎస్సీ హెల్త్ కేర్ అండ్ వెల్ నెస్ సర్వీసెస్ వారు లేబర్ కార్డు (భవన, ఇతర నిర్మాణ, కార్మిక, సంక్షేమ బోర్డు) కలిగి ఉన్న ప్రతి ఒక్క కార్మికుడు/కార్మికురాలికి ఉచితంగా వైద్య పరీక్ష శిబిరం నిర్వహించడం జరిగింది. బుధవారం పరకాల పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల గ్రౌండ్స్ లో అసంఘటిత కార్మికులకి 52 రకాల వివిధ వైద్య పరీక్షలు నిర్వహించేందుకుగాను రక్త మూత్ర నమూనాలు సేకరించారు. ఈ సందర్భంగా సీఎస్సీ హెల్త్ కేర్ ఉమ్మడి వరంగల్ జిల్లా మేనేజర్ గడ్డం దయాకర్, రూరల్ డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ వద్దీ హరీష్, క్యాంప్ కోఆర్డినేటర్స్ ప్రవీణ్ నాగరాజు మాట్లాడుతూ ఈ హెల్త్ క్యాంప్ లో భాగంగా కార్మికులందరికీ బీపీ, షుగర్, కంటి, వినికిడి, గుండె, ఊపిరితిత్తులు సంబంధించిన వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ క్యాంపులో సేకరించిన రక్త, మూత్ర నమూనాలను లాబొరేటరీ లో పరీక్షించి, కార్మికులకు సంబంధించిన హెల్త్ ప్రొఫైల్ వారం రోజుల లోపల వారి ఇంటి వద్దకే తీసుకువచ్చి వివరించి వారి ఆరోగ్య స్థితిని బట్టి తగు సూచనలు చేయడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం నాయకులు అడగాని జనార్ధన్, కార్మికులు పాల్గొన్నారు.

## మేడే పోరాట స్ఫూర్తితో పోరాడాలి

**సీపీఐ రాష్ట్ర నాయకుడు తాటిపాముల**



**వరంగల్ వాయిస్, వరంగల్ :** చికాగో అమరవీరులందించిన మే డే పోరాట స్ఫూర్తితో కార్మిక హక్కుల సాధనకై సమైక్య పోరాటాలకు సిద్ధం కావాలని సీపీఐ రాష్ట్ర నాయకులు తాటిపాములవెంకట్రాములు పిలుపునిచ్చారు. అంతర్జాతీయ 138వ మే దినోత్సవం బుధవారంవరంగల్ శివనగర్ లోని సీపీఐ జిల్లా కార్యాలయం వద్ద జిల్లా కార్యదర్శి మేకల రవి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వెంకట్రాములు అరుణ పతాకాన్ని ఆవిష్కరించి ప్రసంగిస్తూ స్వాతంత్రం వచ్చి 77 ఏళ్లు కావస్తున్నా నేటికి ఆర్థిక స్వాతంత్ర్యం రాలేదన్నారు. పాలకుల విధానాలతో ఆర్థిక అసమానతలు అంతులేకుండా పెరిగాయన్నారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్పొరేట్ దోపిడీ శక్తులకు అనుకూలంగా కార్మిక చట్టాలను తుంగలో తొక్కుతూ శ్రామిక వర్గానికి తీరని ద్రోహం చేసిందన్నారు. సీపీఐ జిల్లా కార్యదర్శి మేక రవి, సహాయ కార్యదర్శి యస్ కే.బాష్మియా, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి గన్నారపు రమేష్, ఖిలా వరంగల్ మండల కార్యదర్శి దండు లక్ష్మణ్, డీహెచ్ పీఎస్ కార్యదర్శి సంగి యేలేందర్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ల్యాదళ్ల శరత్, జన్నురవి, చిట్యాల సువర్ణ ఎన్.వెంకటాద్రి, సంద్ర కుమార్, యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.

## కొత్తవాడలో..



**వరంగల్ వాయిస్, వరంగల్ :** ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే సందర్భంగా కొత్తవాడ 80 ఫీట్ల రోడ్ నందు చేనేత కార్మికులు ఏర్పాటు చేసిన మేడే జెండాను చిప్ప వెంకటేశ్వర్లు నేత ఎగురవేసి అనంతరం పండ్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చిప్ప వెంకటేశ్వర్లు నేత మాట్లాడుతూ కార్మికులు ఐక్యంగా ఉంటే సాధించలేనిది ఏమీ లేదని, ఐక్యంగా పోరాడి కూలీ రేట్లు పెంచుకున్న సంఘటనలను గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ దామెర సర్వేష్, డివిజన్ అధ్యక్షులు దామెరా రాజ్ కమల్, దువ్వల రవి, పిట్ట రాములు, మండల శంకర్, సామల పాపయ్య, రాయిని శ్రీనివాస్, శిరబోయిన రాజు, అడేపు రమేష్, వీరబత్తిని రమేష్, కుమార్, గుత్తికొండ తిరుపతి, మామిడాల నరేష్, కరీం, కట్ల స్వామి, తదితరులు పాల్గొన్నారు.

## సన్నూరు గ్రామంలో..



**వరంగల్ వాయిస్, రాయపర్తి :** మండలంలోని సన్నూరు గ్రామంలో హమాలీ యూనియన్ కార్మికుల ఆధ్వర్యంలో ఘనంగా మే డే వేడుకలు జరిగాయి. కార్మిక నాయకులు ప్రభాకర్, ఉప్పలయ్య, భిక్షం, వెంకన్న మేడే జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో సోమయ్య, నర్సయ్య, మల్లేష్, చుక్కయ్య, శ్రీను, యాకయ్య, దర్గయ్య, శ్రీకాంత్, భాస్కర్, సుధీర్, రమేష్, శ్రీరాం, సందీప్, రజినీకాంత్, దర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

## కాజీపేటలో..



**వరంగల్ వాయిస్, కాజీపేట :** ప్రపంచ కార్మిక వర్గ దినోత్సవాన్ని పురస్కరించుకొని మే డే జెండాను సీపీఐ(యం యల్) మాస్ లైన్ ఆధ్వర్యంలో కాజీపేట బాపూజీ నగర్ లోని (దివంగత రైల్వే కార్మిక నాయకుడు కామ్రేడ్ దువ్వ అయిలయ్య ఇంటి ముందు గల) పార్టీ కార్యాలయం వద్ద ఆ పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు కామ్రేడ్ గడ్డం సదానందం ఎగురవేశారు. ఈ జెండా ఆవిష్కరణకు ముందుగా చికాగో మృత వీరులకు విప్లవ జోహార్లు అర్పించి వారికి నివాళిగా రెండు నిమిషాలు మౌనం పాటించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐఎఫ్ టియు జిల్లా అధ్యక్షుడు పసునూరి రాజు, డివిజన్ నాయకులు ఎస్ మోహన్, ఆటో కార్మిక సంఘం నాయకులు సింగం కిషన్, కేయూ పీడీఎస్ యూ నాయకుడు వి.నరసింహరావు, స్థానిక నాయకులు, అమరేందర్, అశోక్, ఎండీ హాసన్, శివ, నాగేశ్వరరావు తదితర స్థానిక కార్యకర్తలు, రైల్వే కార్మికులు పాల్గొన్నారు.

## మంత్రి కొండా సురేఖను కలిసిన శామంతుల శ్రీనివాస్



**వరంగల్ వాయిస్, వరంగల్ :** వరంగల్ తూర్పు నియోజకవర్గం ముఖ్య కార్యకర్తల సమావేశం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర అటవీ పర్యాటక, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖను బుధవారం ఆమె నివాసంలో కాంగ్రెస్ నాయకుడు శామంతుల శ్రీనివాస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శామంతుల శ్రీనివాస్ మాట్లాడుతూ వరంగల్ జిల్లాలో బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, పేదల పెన్నిధి, కార్మిక, కర్షకులకు అండా కొండా సురేఖ– మురళీధర్ రావు అన్నారు. కార్మికులకు పేదలకు న్యాయం చేసేది కొండా దంపతులు మాత్రమేనని తెలిపారు. ఈ కార్యక్రమంలో 34వ డివిజన్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఫాసిస్టు పాలనకు చరమగీతం పాడాలి

### ఆల్ ఇండియా ఓబీసీ జాక్ చైర్మన్ సాయిని నరేందర్



**వరంగల్ వాయిస్, కాజీపేట :** కార్మికుల పని గంటలు హక్కుల కోసం చికాగో నగరంలో రక్తం చిందించిన 'మే' డే స్ఫూర్తితో భారతదేశంలో కొనసాగుతున్న బీజేపీ ఫాసిస్టు పాలనకు చరమగీతం పాడి కార్మికుల శక్తిని చాటాలని ఆల్ ఇండియా ఓబీసీ జాక్ చైర్మన్ సాయిని నరేందర్ అన్నారు. మేడే సందర్భంగా బుధవారం హనుమకొండ జిల్లా కాజీపేటలో సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ ఎలక్ట్రిక్ లోకో షెడ్ బ్రాంచి కార్యదర్శి నాయిని సదానందం అధ్యక్షతన జరిగిన మేడే ఉత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. దేశంలో గత పదేండ్లుగా దేశంలో కొనసాగుతున్న బీజేపీ ఫాసిస్టు పాలన వల్ల కార్మికుల హక్కులను హరించి వేస్తున్నారని, హక్కులు కాపాడుకోవాల్సిన కార్మికులను ఆయా మతాల ద్వారా విభజించి పాలిస్తూ, కార్మిక వ్యతిరేక చట్టాలను తీసుకొచ్చి ఫాసిస్టు పాలన కొనసాగిస్తున్నారని విమర్శించారు. ప్రపంచమంతా వర్గ అసమానతలతో ఘర్షణ పడుతుంటే భారతదేశంలో వర్గ అసమానతలకు కుల అసమానతలు తోడై ఐక్యంగా ఉద్యమించాల్సిన కార్మికులను విభజించి పాలిస్తున్నారని అన్నారు. మనుధర్మ శాస్త్రంతో ప్రజలను విభజించిన ఆర్య బ్రాహ్మణ పాలకుల వారసులైన బిజెపి పాలకులు అదే విభజనను కొనసాగిస్తూ పబ్బం గడుపుతున్నారని అన్నారు. అంబేద్కర్ మనకు అందించిన ఓటు ఆయుధాన్ని ఉపయోగించి బీజేపీని ఓడించనప్పుడే దేశంలో ప్రజాస్వామ్యం పరిరక్షించబడి, ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మడేటిపాటి చుక్కయ్య మాట్లాడుతూ ప్రపంచీకరణ సంస్కరణల పేరుతో కాంగ్రెస్ పాలనలో మొదలైన కార్మిక వ్యతిరేక విధానాలు గత 10 ఏండ్ల బీజేపీ పాలనలో పెచ్చరిల్లిపోయాయన్నారు. ఈ కార్యక్రమంలో ఈఎల్ఎస్ బ్రాంచి ట్రెజరర్ రహమత్ అలీ మే డే జెండా ఎగురవేయగా, ఎస్సీ, ఎస్టీ కార్యదర్శి రవీందర్, రైల్వే సీసీఎస్ డైరెక్టర్ డాక్టర్ శ్రీనివాస్ యాదవ్, డీజిల్ బ్రాంచ్ చైర్మన్ ఎస్ కే జానీ మియా, ఈఎల్ఎస్ బ్రాంచి చైర్మన్ ఎండీ ఇబ్రహీం, రజక రిజర్వేషన్ పోరాట సమితి నాయకులు చాపర్తి కుమార్ గాడ్గే, మహిళా నాయకులు పాల్గొన్నారు.

## రెపరెపలాడిన ఎర్రజెండాలు



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** హనుమకొండ పబ్లిక్ గార్డెన్ అడ్డాలో సీఐటీయూ ఆధ్వర్యంలో మేడే వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. సీఐటీయూ నేతలు ఎర్రజెండాలను ఆవిష్కరించారు. ఈ జెండాను యునైటెడ్ బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) జిల్లా కమిటీ సభ్యులు, పబ్లిక్ గార్డెన్ కార్యదర్శి రవీంద్ర చారి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు కూస రాజేష్, బిల్డింగ్ సంఘం జిల్లా కమిటీ సభ్యులు బట్టు రాజు హాజరు కావడం జరిగింది. పబ్లిక్ గార్డెన్ అడ్డా సభ్యులు సైతం పాల్గొన్నారు. అనంతరం 57వ డివిజన్ ఇంజినీర్స్ కాలనీలో మే డే వేడుకలను సీఐటీయూ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

## మోడీ ప్రభుత్వాన్ని గద్దె దించండి

### ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో మేడే ఉత్సవాలు




**వరంగల్ వాయిస్, వరంగల్ :** వరంగల్ అండర్ రైల్వే గేట్ ప్రాంతంలో భారత కార్మిక సంఘాల సమాఖ్య ఐఎఫ్ టీయూ ఆధ్వర్యంలో 138వ మే డే ఉత్సవాలను నాయకులు కార్యకర్తలు ఘనంగా జరుపుకున్నారు. ఖిలా వరంగల్ పెట్రోల్ పంప్ సెంటర్ పడమర కోట చమన్ సెంటర్ మధ్య కోట పార్కు రంగశాయిపేట సెంటర్ నక్కలపల్లి, నల్లగుంట తదితర ప్రాంతాలలో కార్మికులు ఐఎఫ్ టీయూ జెండాలను ఎగురవేశారు. ఈ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు రాచర్ల బాలరాజు మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం భారత కార్మిక వర్గాన్ని మోసగించి 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్లుగా మార్చి దేశ కార్పొరేట్, సామ్రాజవాద దేశాలకు నమ్మిన బంటుగా వ్యవహరించిందని అన్నారు. దేశ సంపదను ప్రభుత్వ రంగ సంస్థలను వారికి తాకట్టు పెట్టిందని ఆయన విమర్శించారు. మోడీ అనుసరిస్తున్న సామ్రాజ్యవాద అనుకూల, హిందూ మతోన్మాదానికి వ్యతిరేకంగా జరిగే ఐక్య ఉద్యమాలలో కార్మిక వర్గం కూడా పాల్గొనాలని, జరగబోయే పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీ ప్రభుత్వాన్ని గద్దె దించాలని కార్మికులకు ఆయన పిలుపునిచ్చారు. అలాగే తమ మాతృభూమి రక్షణ కోసం పాలస్తీనా ప్రజలు అమెరికా ఇజ్రాయిల్ యూరప్ సామ్రాజ్యవాద దేశాల దాడులను ప్రతిఘటిస్తూ జరుపుతున్న పోరాటానికి అండగా ఉండాలని ఆయన కోరారు. ఈ జెండా ఆవిష్కరణల కార్యక్రమంలో ఐఎఫ్ టీయూ నాయకులు బన్న నర్సింగం, జయ బాబు, ఎండీ అక్బర్, గద్దల ప్రభాకర్, ఏలియా రాజు, మన్నన్ నారాయణ, మన్నె కరుణాకర్, కృష్ణ, హరిబాబు, వీరన్న, సాంబయ్యలతో పాటు వివిధ రంగాలకు చెందిన కార్మికులు పాల్గొన్నారు.

## మేడే స్ఫూర్తితో బీజేపీపై పోరాడండి

### ఏఐకేఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు బండి పర్వతాలు



**వరంగల్ వాయిస్, ఐనవోలు :** కార్మిక, కర్షకుల హక్కులను కాలరాస్తున్న మతోన్మాద బీజేపీపై "మే"డే స్ఫూర్తితో ఉద్యమించాలని ఏఐకేఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు మాజీ సర్పంచ్ బండి పర్వతాలు కార్మకులు రైతులకు పిలుపునిచ్చారు. ముల్కలగూడెమ్ గ్రామంలో ఎర్రజెండాను ఎగరవేసి "మే"డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. గత 10 ఏళ్లలో మోడీ ప్రభుత్వం వచ్చిన తర్వాత కార్మికుల హక్కులను, కార్మిక చట్టాలను బీజేపీ ప్రభుత్వం తుంగలో తొక్కుతుందన్నారు. కార్మికులు కర్షకులు, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలంతా ఏకమై ఈ మోడీ మతోన్మాద ప్రభుత్వ విధానాలపై మేడే స్ఫూర్తితో ఉద్యమించాలన్నారు. మోడీ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వస్తే బాబాసాహెబ్ అంబేద్కర్ ఇచ్చిన రాజ్యాంగాన్ని మనం అనుభవిస్తున్న రిజర్వేషన్లన్నీ ఎత్తివేసే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. బీజేపీ ప్రభుత్వం మరోసారి గెలిస్తే స్వేచ్ఛ, సమానత్వం, లౌకికత్వం అనే పదాలకు అర్థం లేకుండా పోతుందని కాబట్టి, ఈ బీజేపీ ప్రభుత్వాన్ని బొంద పెట్టాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. కార్మికులంతా ఏకమై బీజేపీని ఇంటికి సాగనంపాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎస్ జిల్లా కమిటీ సభ్యుడు గుండెకారి మహేందర్, మండల నాయకులు, బాబురావు, ఆకారపు శ్రీనివాస్, వరికెల గోపాల్, జక్కుల గోపి, చిన్న మహేందర్, ఎండిగ మల్లయ్య, ఆకారపు నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## దోపిడి రాజ్యం పోవాలి

### సీఐటీయూ జిల్లా కార్యదర్శి రాగుల రమేష్



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** దేశంలోప్రజలను పట్టిపీడించే దోపిడీదారుల రాజ్యం పోయి దేశ సంపద సృష్టిస్తున్న కార్మికుల రాజ్యం కోసం పోరాడుదామని కార్మిక, కర్షక హక్కులకై నిరంతరం కృషి చేద్దామని సీఐటీయూ జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ అన్నారు. మేడే సందర్భంగా హనుమకొండలోని ఎన్పీడీసీఎల్ కార్యాలయం వద్ద హమాలి కార్మికులతో మే డే జెండా ఎగరవేశారు. ఈ సందర్భంగా రాగుల రమేష్ మాట్లాడుతూ కార్మికులు, కర్షకులు ఈ దేశ నిర్మాతలని, వారి హక్కులను బీజేపీ కాలరాస్తుందని, ఈ ఎన్నికల్లో పతనం కాక తప్పదని హెచ్చరించారు. కేంద్ర ప్రభుత్వం ఎనిమిది గంటల పని దినాన్ని 12 గంటలకు పెంచడం, కార్మికుల చట్టాలను రద్దుచేసి లేబర్ కోడ్ల ద్వారా కార్మికులను అణిచివేసే కుట్రలకు పాల్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ దేశంలో కార్మిక కర్షక రాజ్యం ఆవిర్భావం తప్పక జరుగుతుందన్నారు. సీఐటీయూ నిరంతరం కార్మిక సమస్యలపై పోరాటాలు చేస్తుందని, నేడు కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం కార్మిక చట్టాలను పూర్తిగా హరించి యాజమాన్యాలతో వ్యవహరిస్తూ కార్మిక హక్కులను కాలరాస్తుందని తీవ్రంగా విమర్శించారు. దేశంలో మతం, కులాల మధ్య విభేదాలు సృష్టిస్తూ ఎన్నికల్లో లబ్ధి పొందాలని చూస్తుందన్నారు. కార్మిక లోకానికి వ్యతిరేకంగా తీసుకొచ్చిన లేబర్ కోడ్లు రద్దయ్యేంత వరకు మే డే స్ఫూర్తితో ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షుడు కె.నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి జి.రాజు, నాయకుడు కె.విజయ్, వి.నరేష్, ఎల్.గణేష్, బి.కుమార్, బి.కిషోర్, కార్మికులు పాల్గొన్నారు.

## ఘనంగా మే డే వేడుకలు




**వరంగల్ వాయిస్, డోర్నకల్ :** ప్రపంచ కార్మిక దినోత్సవం మే డే సందర్భంగా భారత కార్మిక సంఘాల సమాఖ్య ఆధ్వర్యంలో డోర్నకల్ మండలం తహసీల్దార్ బంజార గ్రామంలో హమాలీ సంఘం ఆధ్వర్యంలో వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హమాలీ సంఘం నాయకులు కామ్రేడ్ నాయిని వీరన్న కార్మిక జెండాను ఎగురసిన అనంతరం ఐఎఫ్ టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ హలవత్ లింగన్న మాట్లాడుతూ 1886 మే 1న అమెరికా చికాగో నగరంలోని హే మార్కెట్ లో 8 గంటల పని దినాల కోసం లక్షలాది మంది కార్మికులు సమ్మెకు దిగి ప్రదర్శన నిర్వహిస్తుంటే ఆనాటి పాలకవర్గాలు ఆ ప్రదర్శన పై కాల్పులు జరిపి వేలాది మంది కార్మికులను గాయపరిచారని అనేకమంది కార్మికులు చనిపోయారని అరెస్టులు, కేసులు నిర్బంధం, ఉరిశిక్షలు వేశారని తెలిపారు. కార్మికుల రక్తంలో పుట్టినదే ఎర్రజెండా అని, ఆ రోజు నుంచి కార్మికులు మే డే 1న ఎర్రజెండాలు ఎగరవేస్తూ మేడేను జరుపుకుంటున్నారన్నారు. కార్యక్రమంలో హమాలి సంఘం నాయకులు గోసుల హనుమయ్య, బసవ నాగేష్, కర్ణ పోల్ రెడ్డి, గుండు ఉమేష్, గుండు నాగన్న, నల్లబెల్లి ఉప్పయ్య, గుండు వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# తిరోగమన దిశలో మోడీ ఆర్థిక విధానాలు

## కూరపాటి వెంకటనారాయణ



**వరంగల్ వాయిస్, కేయూ :** గత పది సంవత్సరాల నుంచి నరేంద్ర మోడీ నాయకత్వంలో అమలుపరిచిన సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక విధానాలతో 90 శాతం ప్రజలు అస్తవ్యస్తానికి గురైనారని రాష్ట్ర ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్, ఆచార్య కూరపాటి వెంకట్ నారాయణ అభిప్రాయపడ్డారు. కాకతీయ విశ్వవిద్యాలయం, దూరవిద్య కేంద్రంలోని ఫూలే ప్రాంగణంలో ప్రజాసంఘాలు, ఉద్యమకారులు, ప్రజాస్వామ్యవాదులు సంయుక్తంగా రూపొందించిన ప్రజాస్వామ్యాన్ని రక్షించుకుందాం, సామాజిక న్యాయాన్ని కాపాడుకుందామని, కాంగ్రెస్ ను గెలిపించుకుందామనే రెండు పేజీల కరపత్రం ప్రజా సంఘాల రాష్ట్ర వైస్ చైర్మన్, ఫూలే ఆశయ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ సంగని మల్లేశ్వర్ అధ్యక్షతన ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్ ఆచార్య కూరపాటి వెంకట నారాయణ ఆవిష్కరించారు. అనంతరం ఆచార్య కూరపాటి మాట్లాడుతూ మోడీ ముందు చూపు లేని కారణంగా 70శాతం ఉన్న దేశ సంపద అత్యున్నత స్థాయిలో ఉన్న10 శాతం ప్రజలకే అందుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. మోడీ సర్కార్ పాలనలో పెట్రోల్, డీజిల్, గ్యాస్, ఉప్పు, పప్పు మీద జీఎస్టీ వేసి సామాన్యుల ఉసురు తీస్తున్నదని, దానితో సగటు మనిషి బడ్జెట్ తలకిందులై పేదలు, నిరుపేదలుగా మారడానికి కారణమైందని అభిప్రాయపడ్డారు. ప్రజా సంఘాల జేఏసీ రాష్ట్ర వైఎస్ చైర్మన్, ఫూలే ఆశయ సాధన సమితి (పాస్ ) రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ సంగాని మల్లేశ్వర్ మాట్లాడుతూ ఓబీసీల కులగణన చేస్తామని గద్దెనెక్కిన మోడీ ప్రభుత్వం ఓబీసీల కులగణన చేయకుండా తాత్సారం చేసిందని, 55శాతం ఉన్న ఓబీసీలు కన్నెర్ర చేస్తే వచ్చే ఎన్నికల్లో మూల్యం చెల్లించడం తథ్యమన్నారు. ఈ కరపత్రం ఆవిష్కరణ కార్యక్రమంలో న్యాయవాదుల జేఏసీ కన్వీనర్ గునిగంటి శ్రీనివాస్, పాస్ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చందా మల్లయ్య, పాస్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ నల్లాని శ్రీనివాస్, పాస్ నాయకులు డాక్టర్ కొట్టే భాస్కర్, డాక్టర్ మందా వీరాస్వామి, డాక్టర్ వంగల సుధాకర్, బిక్కు నాయక్, డాక్టర్ సుదయ్య పాల్గొన్నారు.

# ఎక్సైజ్ స్టేషన్‌ను సందర్శించిన ఎన్నికల న్యాయ పరిశీలకులు



**వరంగల్ వాయిస్, తొర్రూరు :** వరంగల్ లోక్ సభ నియోజకవర్గం ఎన్నికల వ్యయ పరిశీలకుడు ఎ. దిలీబన్, ఐఆర్ఎస్ తొర్రూరు ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ ను బుధవారం అకస్మిక తనిఖీ చేశారు. తదుపరి కార్యాలయ రికార్డులను తనిఖీ చేసి ఎలక్షన్ కోడ్ అమలులోకి వచ్చిన నాటి నుంచి నేటి వరకు నమోదు చేసిన కేసుల వివరాలు, స్వాధీనం చేసుకున్న మద్యం, నాటు సారాయి, వాటి విలువను అడిగి తెలుసుకున్నారు. తదుపరి ఎక్సైజ్ అధికారులు, సిబ్బందితో కలసి తొరూరు మండల పరిధిలోని అమర్ సింగ్ తండా, భీముడు తండా, కాశగూడెం, హరిపిరాల తండాలలో జరిపిన దాడులలో పాల్గొన్నారు. ఈ దాడులలో నాటుసారాయి తయారు చేస్తున్న నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని, వారి నుంచి 40 లీటర్ల నాటుసారాయి స్వాధీనం చేసుకుని, నాటుసారాయి తయారీకి ఉపయోగించే (6800) బెల్లం/పంచదార పానకాన్ని సంఘటనా స్థలంలోనే ఈ ధ్వంసం చేయటం జరిగింది. తొర్రూరు స్టేషన్ నందు జరిగినటువంటి కేసుల నమోదు, రోజువారీ కార్యక్రమాలపై సంతృప్తి వ్యక్తం చేసి, ఎన్నికలు ముగిసే వరకు ఎక్సైజ్ నేరాలను నియంత్రించాలని, మద్యం నిల్వలను రోజువారీగా పరిశీలించాలని "సూచించారు. ఎన్నికల వ్యయ పరిశీలకులతో పాటు, ఆర్ నాగేందర్ రావు, వరంగల్ అసిస్టెంట్ కమిషనర్, డి. శ్రీనివాస్ రెడ్డి, ఎన్ ఫోర్స్ మెంట్, ఏఈఎస్, ఆర్.ప్రవీశ్, ఈఎస్, సీహెచ్. నాగేశ్వరరావు సీఐ, ఎన్ఫోర్స్ మెంట్, ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు

# కిడ్నాపింగ్ కేసులో ఐదుగురి అరెస్ట్

**వరంగల్ వాయిస్, పరకాల :** స్థానిక పోలీస్ స్టేషన్ పరిధిలో పరకాలకు చెందిన వలిపిరెడ్డి మధుసూదన్, అతడి ఇంటికి ఎదురుగా ఉండే చెనుమల్ల సమ్మయ్య వద్ద 2009 నుంచి వ్యాపార అవసరాల నిమిత్తం అప్పుగా డబ్బులు తీసుకుంటూ వచ్చాడు. 2016 సంవత్సరానికి గాను రూ.10 లక్షలు అసలు అప్పుగా ప్రామిసరీ నోటు రాసుకున్నారు. అప్పటి నుంచి అసలు, వడ్డీ ఇవ్వకుండా కాలయాపన చేస్తున్న వలిపిరెడ్డి మధుసూదన్ దగ్గర నుంచి డబ్బులు ఇవ్వాలని ఒత్తిడి చేసినా ఇవ్వకపోవడంతో చెనుమల్ల సమ్మయ్య పరకాలలో రిపోర్టర్ గా పనిచేస్తున్న కానుగంటి కరుణాకర్ ను సంప్రదించారు. మధుసూదన్ వద్ద నుంచి డబ్బులు ఇప్పిస్తే రూ.50,000 మాకు ఇవ్వాలని ఒప్పందంతో కరుణాకర్, లోకల్ లో ఉన్న మేకల దిలీప్, బొచ్చు రమేష్, దండ్రే వెంకటేష్ లతో కలిసి 22 ఏప్రిల్ లో మధుసూదన్ పనిచేసే మేదరి షాపు వద్దకు వెళ్లి బలవంతంగా కారులో ఎక్కించుకొని చౌటుపర్తి గుట్టల వద్దకు తీసుకెళ్లి అందరూ కలిసి బెదిరించి బలవంతంగా రూ.28 లక్షల ప్రామిసరీ నోట్ వ్రాయించి సంతకాలు పెట్టిచ్చారు. తర్వాత అతడిని రెండు గంటలపాటు కారులో తిప్పి అంబేద్కర్ సెంటర్ లోని అతడి షాప్ వద్ద వదిలేసి వెళ్లారు. తర్వాత మధుసూదన్ భార్య సుగుణ ఈ విషయంపై పరకాల పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా పరకాల సీఐ రవిరాజు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. బుధవారం పరకాల బస్టాండ్ వద్ద నిందితులను కారుతో సహా ఐదుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. రిమాండ్ నిమిత్తం పరకాల కోర్టులో కానుగంటి కరుణాకర్, మేకల దిలీప్, బొచ్చు రమేష్, చెనుమల్ల సమ్మయ్య, చనుమల్ల అనిల్‌లను హాజరు పరిచినట్లు పరకాల సీఐ రవిరాజు తెలిపారు.

# బీజేపీని బలోపేతం చేద్దాం



**వరంగల్ వాయిస్, రఘునాథ్ పల్లి :** మండల కేంద్రంలో అరూరి రమేష్ వ్యవసాయ క్షేత్రంలో బుధవారం బీజేపీ మండల అధ్యక్షుడు పుప్పుల వేణు అధ్యక్షతన బూత్ అధ్యక్షుల, బూత్ కోఆర్డినేటర్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా బీజేపీ సీనియర్ నాయకుడు, మాజీ జడ్పీటీసీ గోరంట్ల బలరాం, బీజేపీ రాష్ట్ర నాయకుడు బొజ్జపల్లి సుభాష్ విచ్చేశారు. వరంగల్ లోక్ సభ బీజేపీ అభ్యర్థి అరూరి రమేష్ గెలుపు కోసం రఘునాథ్ పల్లి మండల పరిధిలోని గ్రామాలలో ప్రచార కార్యక్రమాలు, రానున్న రోజుల్లలో నిర్వహించాల్సిన సంస్థాగత పనులు, భవిష్యత్ కార్యాచరణ, తదితర అంశాలపై బూత్ అధ్యక్షులు, బూత్ కోఆర్డినేటర్ మండల నాయకులతో చర్చించారు. వరంగల్ ప్రగతికై అరూరి రమేష్ ను గెలిపిద్దామని, బీజేపీని బలోపేతం చేద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో లింగాల గణపురం మండలం ఇంచార్జి మంద వెంకటేష్, సీనియర్ నాయకులు కాబట్టి ముత్యాలు - ఉపేందర్, మండల ఉపాధ్యక్షులు ఆకుల రామచందర్, రంగు రాజ శేఖర్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శులు రంజిత్, వాసుదేవ రెడ్డి, మండల నయకులు దామోదర్ రెడ్డి, ద్యావర రాజు, యువ మోర్చా నాయకులు ఉపేందర్, కీర్తి వెంకటేష్, దళిత మోర్చా మండల అధ్యక్షుడు ఉడుగుల మహేష్, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు ముప్పిడి అనిల్, బూత్ అధ్యక్షులు, బూత్ కోఆర్డినేటర్లు పాల్గొన్నారు.

# పది ఫలితాల్లో గొర్లవీడు విద్యార్థుల హవా



**వరంగల్ వాయిస్, భూపాలపల్లి :** రాష్ట్రవ్యాప్తంగా పదవ తరగతి ఫలితాల్లో జిల్లా కేంద్రంలోని గొర్లవీడు జడ్పీహెచ్ఎస్ విద్యార్థులు తమ సత్తా చాటారు. పాఠశాలలోని ఉపాధ్యాయులు సమిష్టిగా చేసిన కృషి ఫలించింది. జిల్లా కేంద్రంలోని ప్రైవేటు పాఠశాలలకు దీటుగా జడ్పీహెచ్ఎస్ గొర్లవీడు విద్యార్థులు అత్యధికంగా 9.8 జీపీఏ సాధించడం విశేషం. అదేవిధంగా పలువురు విద్యార్థులు 9కు పైగా జీపీఏ సాధించి మారుమూల గ్రామీణ ప్రాంతాల ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ప్రైవేటు పాఠశాలలకు దీటుగా చదువుతారని నిరూపించారు. ఉత్తమ ఫలితాల సాధనకు కృషిచేసిన ఆధ్యాపకులను గోర్లవీడు ప్రధానోపాధ్యాయురాలు అనిత ప్రత్యేకంగా అభినందించారు.

# బీజేపీ నాయకుడికి వన్నాల ఆర్థికసాయం



**వరంగల్ వాయిస్, వరంగల్ :** నగరంలోని 26వ డివిజన్ గిర్మాజిపేటకు చెందిన బీజేపీ దళిత నాయకుడు మారుమూల ప్రవీణ్ (38) గత కొద్ది కాలంగా కిడ్నీ సమస్యతో బాధపడుతున్నారు. దళిత సామాజిక సామాజిక వర్గానికి చెందిన ప్రవీణ్ తీవ్ర పేదరికంలో ఉండడంతో విషయం తెలుసుకొని వీఏకే ఫౌండేషన్ తరపున సంస్థ జనరల్ సెక్రెటరీ, సీనియర్ బీజేపీ నాయకులు డాక్టర్ వన్నాల వెంకటరమణ రూ.10,000 చెక్ అందజేశారు. అతడి ఆరోగ్యం కోసం అవసరమైన మేరకు సహాయం చేస్తానని డాక్టర్ వన్నాల వెంకటరమణ హామీ ఇచ్చారు. గత 15 సంవత్సరాలుగా వీఏకే ఫౌండేషన్ తరపున నిరుపేదలకు అనేకరకాల సహాయాలు అందిస్తున్నామన్నారు. గత 15 సంవత్సరాలుగా విద్యార్థులకు ఉచిత పరీక్ష సామాగ్రి, బుక్స్ తమ సంస్థ తరపున అందిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వన్నాలతో పాటు గడల కుమార్, గోవింద్ సింగ్, బాదల్ సింగ్, రామ నాగార్జున, వంగ సంతోష్ ,సాయి, ప్రవీణ్, గంగరాజు, అజయ్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కిరణ్‌ను అభినందించిన చల్లా ధర్మారెడ్డి



**వరంగల్ వాయిస్, పరకాల :** సివిల్స్‌లో 568వ ర్యాంక్ సాధించి ఐపీఎస్ కు సెలెక్టైన గీసుగొండ మండలం అనంతారం గ్రామానికి చెందిన సయింపు కిరణ్ ను వారి నివాసంలో కలిసి పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అభినందించారు. ఈ సందర్భంగా శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. చల్లా ధర్మారెడ్డి వెంట బీఆర్ఎస్ నాయకులు, వీరగోని రాజ్ కుమార్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సదానందం, ముంత రాజయ్య, డోలి చిన్ని, పోలీస్ ధర్మారావు, కంది శ్రీనివాస్ రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీజేపీ నాయకుల విస్తృత ప్రచారం



**వరంగల్ వాయిస్, ఆత్మకూర్ :** లోక్ సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈరోజు పెంచికలపేట గ్రామంలో 96, 97, 98 బూత్ లలో భారతీయ జనతా పార్టీ వరంగల్ లోక్ సభ అభ్యర్థి అరూరి రమేష్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరుతూ పెంచికలపేట గ్రామంలో వాడవాడలా బైక్ ర్యాలీ, ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి ఉప్పుగల్ల శ్రీకాంత్ రెడ్డి, ఓబీసీ జిల్లా కార్యదర్శి సముద్రాల రవి, బూత్ అధ్యక్షులు మంగ మల్లికార్జున్, కొలగాని సుధాకర్, ఇలసరపు రత్నాకర్, బలవంతుల శ్రీకాంత్, ముదిగిరి మహేందర్, బోల్లికొండ వెంకటేశ్వర్లు, కొలగాని రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# కడియం కావ్య గెలుపుపై స్పెషల్ ఫోకస్



**వరంగల్ వాయిస్, పరకాల :** వరంగల్ లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కడియం కావ్య గెలుపు కోసం బుధవారం పరకాల నియోజకవర్గ ఇంచార్జి, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి ఆఫీస్ లో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వరంగల్ లోక్ సభ ఇంచార్జి అయిన పరకాల శాసన సభ్యుడు రేవూరి ప్రకాష్ రెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షుడు దొమ్మటి సాంబయ్య, పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగూరి భిక్షపతి, వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ (ఎస్సీ విభాగం) చైర్మన్ పెరుమాండ్ల రామకృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మే 13న జరిగే వరంగల్ లోక్ సభ ఎన్నికల్లో అభ్యర్థి గెలుపు కోసం చేపట్టబోయే పలు అంశాలపై చర్చించారు.

## ట్రెండింగ్ అవుతున్న పుష్ప ప్రోమో ..



టాలీవుడ్ ఐకాన్ స్టార్ అల్లు అర్జున్అభిమానులతోపాటు మూవీ లవర్స్ ఆసక్తిగా ఎదురుచూస్తున్న సినిమా పుష్ప.. ది రూల్ . ఈ మూవీ నుంచి మ్యూజికల్ అప్డేట్ ఇస్తూ ఫస్ట్ సింగిల్ ప్రోమో పుష్ప ను లాంఛ్ చేయగా.. నెట్టింట టాక్ ఆఫ్ ది టౌన్గా నిలుస్తోంది. ఫుల్ సాంగ్ లాంఛ్ కంటే ముందు ఏదో ఒక లుక్ విడుదల చేస్తూ క్యూరియాసిటీ పెంచేస్తున్నారు మేకర్స్. ఇండియా మాస్ సెన్సేషన్ పుష్పరాజ్ ఇక్కడ.. బ్లాక్ బస్టర్ సాంగ్తో స్వాగతం పలుకుదాం.. అంటూ సుమోలో నుంచి స్టైలిష్గా దిగుతున్న లుక్ పుష్ప పుష్ప సాంగ్ ఏ రేంజ్లో ఉండబోతుందో చెప్పకనే చెబుతోంది. ఇవాళ సాయంత్రం 5:04 గంటలకు లాంఛ్ చేయనున్నట్టు తెలుగు, తమిళం, మలయాళం, కన్నడ, హిందీతోపాటు బెంగాలీ భాషల్లో విడుదల చేయనున్నట్టు తెలియజేస్తూ లాంఛ్ చేసిన తాజా స్టిల్ ట్రెండింగ్ అవుతోంది. ఈ మూవీ ఆగస్టు 15న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్గా విడుదల కానుంది. సీక్వెల్లో కన్నడ భామ రష్మిక మందన్నా ఫీ మేల్ లీడ్ రోల్ పోషిస్తోండగా.. ఫహద్ ఫాసిల్, జగదీష్ ప్రతాప్ బండారి, జగపతిబాబు, ప్రకాశ్ రాజ్, సునీల్, అనసూయ భరద్వాజ్, రావు రమేశ్, ధనంజయ, షణ్ముఖ్, అజయ్, శ్రీతేజ్ ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్లో సుకుమార్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రానికి రాక్స్టార్ దేవీ శ్రీ ప్రసాద్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తు?న్నాడు. పుష్ప ది రూల్ ఆడియో హక్కులను అన్ని భాషల్లో పాపులర్ కంపెనీ భూషణ్ కుమార్ టీ సిరీస్ దక్కించుకుంది.

## నేడు .. హరిహరవీరమల్లు టీజర్




పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ , క్రియేటివ్ డైరెక్టర్ క్రిష్ కాంబినేషన్లో ఏఎం రత్నం సమర్పణలో మెగా సూర్య ప్రొడక్షన్ పతాకంపై ఏ. దయాకర్రావు నిర్మిస్తున్న చిత్రం 'హరిహర వీరమల్లు' ఈ సినిమాకు సంబంధించి ఇటీవల మేకర్స్ ఓ అప్డేట్ ఇచ్చిన విషయం తెలిసిందే. త్వరలో టీజర్ విడుదల అని తెలిపిన మేకర్స్.. తాజాగా టీజర్ ఎప్పుడు విడుదల కాబోతుందో తెలియజేశారు. మీ ముందుకు... 'ధర్మం కోసం యుద్ధం' త్వరలో! అని తెలుపుతూ.. టీజర్ అతి త్వరలో విడుదల చేయనున్నామని మెగా సూర్య ప్రొడక్షన్స్ సంస్థ అధికారికంగా ట్విట్టర్ ఎక్స్లో పోస్ట్ చేసిన విషయం తెలిసిందే. ఈ టీజర్కు సంబంధించి తాజాగా మేకర్స్ అదిరిపోయే అప్డేట్ ఇచ్చారు. టీజర్ని గురువారం అంటే 2వ తేదీ ఉదయం 9 గంటలకు విడుదల చేయబోతున్నట్లుగా మేకర్స్ అధికారికంగా తెలుపుతూ.. ఓ పోస్టర్ వదిలారు. ఈ పోస్టర్లో పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ 'వీరమల్లు' గెటప్ షెడ్ కనిపిస్తోంది. చేతిలో పవర్ ఫుల్ కత్తితో యుద్దానికి సిద్ధమైన సైనికుడిలా పవన్ కళ్యాణ్ కనిపిస్తున్నారు. వాస్తవానికి ఈ సినిమా ఆగిపోయినట్లుగా ఇటీవల వార్తలు వైరల్ అయ్యాయి. పవన్ కళ్యాణ్ పొలిటికల్గా బిజీ కావడంతో.. ఇక ఈ సినిమా సెట్స్కి వెళ్లడమే కష్టమే అనేలా వచ్చిన వార్తలకు నిర్మాత ఏఎం రత్నం.. ఎప్పటికప్పుడు క్లారిటీ ఇస్తూ వస్తున్నారు. ఇప్పుడు టీజర్ వదిలి.. అలాంటి వార్తలకు పూర్తిగా ఫుల్స్టాప్ పెట్టే ప్రయత్నం చేయబోతున్నారు. ఎన్నికల అనంతరం పవన్ కళ్యాణ్ ఈ సినిమా బ్యాలెన్స్ షూట్లో పాల్గొనున్నారని తెలుస్తోంది. టీజర్ గూస్బంప్స్ తెప్పించడం ఖాయమని తాజా అప్డేట్ చెప్పకనే చెబుతోంది.పవన్ కళ్యాణ్ కెరీర్లో తొలిసారి పీరియాడిక్ డ్రామా నేపథ్యంలో నటిస్తున్న ఈ చిత్రంలో నిధి అగర్వాల్ ఫీ మేల్ లీడ్ రోల్లో నటిస్తోంది. బాలీవుడ్ నటుడు అర్జున్ రాంపాల్, నర్గీస్ ఫక్రీ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ సినిమాకు లెజెండరీ మ్యూజిక్ డైరెక్టర్ ఎంఎం కీరవాణి ఈ చిత్రానికి మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. హరిహరవీరమల్లు రెండు పార్టులుగా రాబోతుందని ఇన్సైడ్ టాక్. ఇప్పటికే లాంఛ్ చేసిన హరిహరవీరమల్లు పోస్టర్లు, గ్లింప్స్ వీడియోలు సినిమాపై అంచనాలు పెంచుతున్నాయి. హరిహరవీరమల్లు అండ్ టీంపై వచ్చే హై ఆక్టేన్ యాక్షన్ సీన్లను ఇప్పటికే రామోజీఫిలింసిటీలో చిత్రీకరించారు. పవన్ కళ్యాణ్ మరోవైపు ఓజీ, ఉస్తాద్ భగత్ సింగ్ సినిమాలు కూడా చేస్తున్నాడు.

## ఎన్టీఆర్ను కలిసిన అనుపమ్ ఖేర్



'వార్2' షూటింగ్తో ఎన్టీఆర్ బిజీగా ఉన్నారు. దీని చిత్రీకరణ కోసం ఆయన ముంబయిలో బస చేసిన ఎన్టీఆర్ ఇటీవల అక్కడి స్టార్స్ పార్టీలోనూ ఈ హీరో సందడి చేశారు. తాజాగా సీనియర్ నటుడు అనుపమ్ ఖేర్ ఆయనను కలిశారు. తారక్తో దిగిన ఫొటోను సోషల్ మీడియాలో పంచుకున్నారు. తన అభిమాన నటుడైన జూనియర్ ఎన్టీఆర్ను కలవడం ఆనందంగా ఉందన్నారు. ఆయన పనిచేసే విధానం తనకెంతో ఇష్టమని ప్రశంసించారు. ఆయన ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ పోస్ట్పై తారక్ స్పందించారు. 'నన్నెప్పుడూ మెచ్చుకునే మీ పనితీరు కూడా మాటలకందనిది. భవిష్యత్తు తరాలకు మీరు స్ఫూర్తినిస్తూనే ఉండాలని కోరుకుంటున్నా' అని రాసుకొచ్చారు. ఈ ఫొటోను షేర్ చేస్తోన్న అభిమానులు.. 'ప్రశాంత్ నీల్–ఎన్టీఆర్ కాంబోలో రానున్న చిత్రంలో అనుపమ్ఖేర్ నటిస్తున్నారా?' అని కామెంట్స్ చేస్తున్నారు. మరికొందరేమో 'వార్2'లో ఆయన ఉన్నారని భావిస్తున్నారు. ప్రస్తుతం తారక్ 'దేవర'లో నటిస్తున్నారు. దీని షూటింగ్ చివరి దశకు చేరుకుంది. ప్రస్తుతం పాటలు చిత్రీకరిస్తున్నట్లు సమాచారం. సముద్రతీరం నేపథ్యంలో సాగే యాక్షన్ డ్రామా ఇది. ఈ చిత్రంతో జాన్వీ తెలుగు తెరకు పరిచయమ వుతుండగా, సైఫ్ అలీఖాన్ ప్రతినాయకుడిగా నటిస్తున్నారు. రెండు భాగాలుగా విడుదల కానున్న ఈ చిత్రం మొదటి పార్ట్ను అక్టోబర్ 10న ప్రేక్షకుల ముందుకు రానుంది. దీనితో పాటు బాలీవుడ్లో హృతిక్ రోషన్ హీరోగా రూపొందుతోన్న 'వార్2'లోనూ ఎన్టీఆర్ నటిస్తున్నారు. ఆర్ఆర్ఆర్ సినిమాతో బాలీవుడ్తోపాటు వరల్డ్వైడ్గా ఫ్యాన్ బేస్ సంపాదించుకున్నాడు జూనియర్ ఎన్టీఆర్.




## కైకేయిగా లారాదత్తా అంటూ ప్రచారం

### అవకాశం వస్తే తప్పక నటిస్తానని వెల్లడి



బాలీవుడ్ సినీ ప్రముఖులు ఎంతో ప్రతిష్ఠాత్మకంగా రామాయణాన్ని తెరకెక్కిస్తున్న సంగతి తెలిసిందే. నితేశ్ తివారీ దర్శకత్వంలో ఇది రానుంది. ఈ చిత్రంలోని నటీనటుల ఎంపికపై ఇప్పటి వరకు అధికారిక ప్రకటన రాకపోయినా సోషల్ మీడియాలో రకరకాల పేర్లు వినిపిస్తూనే ఉన్నాయి. తాజాగా తాను కైకేయి పాత్రలో నటించనున్నట్లు వస్తోన్న వార్తలపై బాలీవుడ్ నటి లారా దత్తా స్పందించారు. 'రామాయణ'పై వస్తోన్న చాలా రూమర్స్ నేనూ వింటున్నాను. వాటి గురించి పట్టించుకోవట్లేదు. కానీ, వాటిని వినడం నాకు ఆనందాన్నిస్తుంది. ఎందుకంటే అంత గొప్ప సినిమాలో నటించాలని అందరూ కోరుకుంటారు. అవకాశమిస్తే అందులోని చాలా పాత్రలు చేయడానికి నేను సిద్ధంగా ఉన్నాను. శూర్పణఖ, మండోదరి, కైకేయి.. వీటిల్లో ఏ పాత్ర ఇచ్చిన నేను పోషిస్తాను' అని చెప్పారు. ఇక ఇందులో రాముడి పాత్రలో రణ్బీర్ కపూర్ , సీతగా సాయి పల్లవి , రావణుడిగా యశ్, హనుమంతుడి పాత్రలో సన్నీ దేవోల్, కైకేయిగా లారా దత్తా, శూర్పణఖగా రకుల్ ప్రీత్సింగ్ కనిపించనున్నట్లు జోరుగా ప్రచారమవుతోంది. ఇప్పటికే దీని చిత్రీకరణ ప్రారంభమైందని కొన్ని ఫొటోలు నెట్టింట వైరల్గా మారాయి. వాటిపై చిత్రబృందం స్పందించాల్సి ఉంది. భారీ బడ్జెట్తో సిద్ధం కానున్న ఈ చిత్రానికి 'కేజీఎఫ్' హీరో యశ్ సహ నిర్మాతగానూ వ్యవహరించనున్నారు. సినిమాకు ఎంతో ముఖ్యమైన సంగీతం కోసం మూవీ యూనిట్ ఆస్కార్ విజేతలను సెలక్ట్ చేసుకున్నట్లు సమాచారం. ఏఆర్ రెహమాన్తో పాటు హాలీవుడ్ ఫేమస్ మ్యూజిక్ డైరెక్టర్ హన్స్ జిమ్మెర్ దీనికి ట్యూన్స్ అందించనున్నట్లు తెలుస్తోంది. మూడు భాగాలుగా దీన్ని విడుదల చేయాలని దర్శక నిర్మాతలు భావిస్తున్నారు. మొదటి పార్ట్ను 2025 దీపావళికి తీసుకురావాలని ప్లాన్ చేస్తున్నారు.

# ప్రతీ కార్యకర్తకు అండగా ఉంటా

**ఎమ్మెల్యే కడియం శ్రీహరి**

**కాంగ్రెస్ పార్టీలో చేరిన కల్లెం గ్రామ బీఆర్ఎస్, బీజేపీ నాయకులు**

**వరంగల్ వాయిస్, స్టేషన్ ఘన్ పూర్ :** స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ పరిధిలోని లింగాలఘనపూర్ మండలం కల్లెం గ్రామానికి చెందిన సుమారు 100మంది బీఆర్ఎస్, బీజేపీ నాయకులు, యువకులు బుధవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా సంక్షేమ పాలనను అందిస్తున్న కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు కొనసాగుతున్నాయని తెలిపారు. ప్రతీ కార్యకర్తకు పార్టీ అండగా ఉంటుందని అన్నారు. అందరం కలిసి కట్టుగా పని చేసి రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య గెలుపునకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. పార్టీలో చేరిన వారిలో మాజీ ఉప సర్పంచ్ శివరాత్రి మ్మెల్లేశం, పాలకేంద్రం అధ్యక్షులు నకీర్తి శ్రీనివాస్, మంతోనిగూడెం ఉప సర్పంచ్ చిక్కుడు రమేష్, అడ్వకెట్ గ్యాదరి ఉపేందర్, మాజీ వార్డు మెంబర్ సిద్దులు, శంకరయ్య, స్వామి, సత్తయ్య, రూబెల్, కర్ణాకర్, మాజీ పీఏసీఎస్ డైరెక్టర్ మినయ్య తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో కల్లెం ఎంపీటీసీ కృష్ణవేణి, మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, మాణిక్యపురం మాజీ సర్పంచ్ విజయ్ భాస్కర్, మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యం

**మతతత్వ పార్టీల మాటలు నమ్మొద్దు**

**రాష్ట్రం సుభిక్షంగా ఉండాలంటే హస్తం పార్టీని గెలిపించాలి**

**వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్య**

**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలంటే హస్తం పార్టీని గెలిపించాలని వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య కోరారు. ఓ సిటిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన వరంగల్ తూర్పు నియోజకవర్గ ముఖ్య నాయకుల సమావేశంలో కడియం కావ్య పాల్గొని ప్రసంగించారు. మతతత్వ పార్టీల మాటలు నమ్మితే నష్టపోతామన్నారు. బీజేపీ పదేళ్ల పాలనలో ఏ ఒక్క వర్గానికి న్యాయం జరగలేదన్నారు. అదానీ, అంబానీలకు అండగా నిలుస్తూ వారి ప్రయోజనాల కోసమే ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మేస్తున్నారనిఆరోపించారు. ముచ్చటగా మూడోసారి బీజేపీ అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని రద్దు చేసేందుకు కుట్రలు చేస్తున్నారని మండిపడ్డారు. మన రాజ్యాంగాన్ని రక్షించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. దేశ సమైక్యతను విచ్చిన్నం చేసే శక్తులకు తగిన గుణపాఠం చెప్పాలన్నారు. రాహుల్ గాంధీ ప్రధాని అయితేనే దేశ ప్రజలకు మంచి రోజులు వస్తాయన్నారు. అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ మేనిఫెస్టోను రూపోందించిందని వివరించారు. మీ ఆడబిడ్డగా ఆశీర్వదించి పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.

ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ కడియం కావ్య విజయానికి ప్రతీ ఒక్కరు అలుపెరగని పోరాటం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. బీఆర్ఎస్, బీజేపీ పాలనలో ఇటు రాష్ట్రం, అటు దేశంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రజల దృష్టికి తీసుకుపోయి కడియం కావ్యకు మద్దతును కూడగట్టాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీకి ప్రజల మద్దతు ఉన్నదని, కాంగ్రెస్ కార్యకర్తలు సైనికుల్లా పనిచేసి విజయానికి ఒక్క అడుగు దూరంలో ఉన్న కడియం కావ్యను విజయ తీరాలకు చేర్చాలని మంత్రి సురేఖ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో పలువురి చేరిక..

వరంగల్ తూర్పు నియోజకవర్గ పరిధిలోని వివిధ పార్టీలకు చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు మంత్రి కొండ సురేఖ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి మంత్రి కొండా సురేఖ వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి కడియం కావ్య కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

## మార్నింగ్ వాకర్స్‌తో..

వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య, స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి, వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డిలతో కలసి బుధవారం వరంగల్ జేఎన్ ఎస్ స్టేడియంలో మార్నింగ్ వాక్ లో పాల్గొన్నారు. వాకర్స్ తో కొద్దిసేపు ముచ్చటించారు. అక్కడికి వచ్చిన చిన్నారులను ఆప్యాయంగా పలకరించారు. ఇండోర్ స్టేడియంలో క్రీడాకారులతో షటిల్ ఆడారు. అనంతరం బాలసముద్రంలోని వెజిటేబుల్ మార్కెట్ లో పండ్లు, కూరగాయలు, ఆకు కూరల అమ్మే రైతులు, వ్యాపారులతో మాట్లాడి రాబోయే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుకు ఓటేసి తనను గెలిపించాలని కోరారు. అక్కడ ఉన్నవారంతా కడియం కావ్యకు మద్దతు ప్రకటించారు.



# అక్రమ కేసులకు భయపడం

**మరుపల్ల రవి అరెస్టును ఖండిస్తున్నాం**

**మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్**

**వరంగల్ వాయిస్, కరీమాబాద్ :** అన్యాయంగా కేసులు పెట్టడం, అక్రమంగా అరెస్టులు చేయడమే కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలనా?..అంటూ మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ప్రశ్నించారు. అక్రమ కేసులకు బయపడేదే లేదన్నారు. ఎంత మంది మీద కేసులు పెడుతారో పెట్టుకోండి, ఉవ్వెత్తున అదే స్థాయిలో పైకి లేస్తామని ప్రకటించారు. బుధవారం నగరంలోని సాయి కన్వెన్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో నన్నపునేని నరేందర్ మాట్లాడుతూ వరంగల్ తూర్పు నియోజకవర్గం పరిధిలోని బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలపై అక్రమ కేసులు పెడుతూ భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. 40వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి అరెస్టును ఖండిస్తున్నామన్నారు. బలవంతంగా ఆయనపై ఎస్సీ, ఎస్టీ కేసు పెట్టారన్నారు. తెలంగాణ ఉద్యమకారుడైన మరుపల్లి రవిపై కావాలనే అధికారపార్టీ నాయకులు దొంగ కేసులు పెట్టి ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఉందా లేదా అని ప్రశ్నించారు. అధికార పార్టీ నాయకులకు పోలీసులు వంత పాడుతున్నారని ఆరోపించారు. ప్రభుత్వాలు వస్తుంటాయి పోతుంటాయి, చివరికి ఇబ్బంది పడేది పోలీసులే అంటూ హితవు పలికారు. మిమ్మల్ని దేవుడు కూడా కాపడలేడంటూ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కాంగ్రెస్ నాయకుల వికృత చేష్టల సంగతి బయటపెడుతానన్నారు. దీనికి విలేకరుల సహకారం కూడా తప్పకుండా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్, మరుపల్ల రవి భార్య మరుపల్ల భాగ్యలక్ష్మి, కార్పొరేటర్లు దిడ్డి కుమార స్వామి, బోగి సువర్ణ సురేష్, నాయకులు రమేష్ బాబు, నీలం రాజ్ కిషోర్ , డివిజన్ అధ్యక్షులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కడియం, తెల్లంలకు హైకోర్టు నోటీసులు

**తదుపరి విచారణ జూన్ 5కు వాయిదా**

**వరంగల్ వాయిస్, వరంగల్ :** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులుగా గెలిచి.. అనంతరం కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, తెల్లం వెంకట్రావులకు హైకోర్టు నోటీసులు జారీ చేసింది. దీనికి కౌంటర్ దాఖలు చేయాలని వారిని హైకోర్టు ఆదేశించింది. మరోవైపు హైకోర్టు ఆదేశాల నేపథ్యంలో వారిపై అనర్హత పిటిషన్‌ను ప్రభుత్వం తరపు న్యాయవాది స్పీకర్ కార్యాలయానికి అందజేశారు. ఈ నోటీసుల వ్యవహారంతో తెలంగాణ రాజకీయాల్లో కలకలం మొదల్కెంది. బీఆర్ఎస్ పార్టీ నుంచి గెలిచి.. అనంతరం కాంగ్రెస్ పార్టీలో చేరిన కడియం శ్రీహరి, తెల్లం వెంకట్రావులపై అనర్హత వేయాలంటూ కూకట్‌పల్లి ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నాయకుడు కేపీ వివేకానంద హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఆ క్రమంలో వారిద్దరికి నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను జూన్ 5వ తేదీకి వాయిదా వేసింది.

# ఈవీఎం తనిఖీ పూర్తి

**వరంగల్ వాయిస్, హనుమకొండ:** వరంగల్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డుల్లోని ఈవీఎంల స్ట్రాంగ్ రూమ్ వద్ద జిల్లాకు కేటాయించిన బ్యాలెట్ యూనిట్ల మొదటి దశ తనిఖీ ప్రక్రియ బుధవారం పూర్తయిందని కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు. ఎలక్షన్ కమిషన్ నుంచి హనుమకొండ



జిల్లాకు వెయ్యి బ్యాలెట్ యూనిట్లను కేటాయించగా గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో బ్యాలెట్ యూనిట్ల మొదటి దశ తనిఖీ ప్రక్రియ కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆధ్వర్యంలో పూర్తయింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్ ఎ.వెంకట్ రెడ్డి, కలెక్టరేట్ ఏవో సత్యనారాయణ, ఎలక్షన్ డీటీ శ్యామ్ కుమార్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY GADDAM KESHAVA MURTHY, PRINTED AT MANIKANTA GRAPHICS, H.NO.4-10-121, KUMARPALLY, HANAMKONDA, WARANGAL URBAN DIST DISTRICT-506001, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 4- 7-138/1, KUMARPALLY, HANAMKONDA, WARANGAL.-506001. WARANGAL URBAN DISTRICT, TELANGANA STATE.
EDITOR : GADDAM KESHAVA MURTHY. RNI NO: TELTEL/2021/80377, PHONE NO : 8008794162, MAIL ID : gaddamkeshavamurthy@gmail.com